# నేతన్నకు భరోసానివ్వాలి

- బాధితులకు ఓదార్పునిస్తే రాజకీయంటారా?
- 'పొన్నం' విమర్శలు బాధాకరం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య
- స్థానిక నేతలతో కలిసి తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్

తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పక్కన నాయకులు

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 10: ప్రభుత్వ ఆర్డర్లు లేక ఉపాధి కోల్పోయిన సిరిసిల్ల నేతన్నకు భరోసా కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో ఉపాధి లేక నేతన్నలు ఇబ్బందిపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల స్థానిక రాజీవ్‌నగర్‌లో ఉపాధి కరువై అప్పుల బాధతో ఓ నేత కార్మికుడు ఆత్మహత్య చేసుకోగా, బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే కేటీఆర్ పరామర్శించి అధైర్యపడొద్దు అండగా ఉంటామని భరోసా నిచ్చారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న కేటీఆర్ నేతన్న కుటుంబానికి ఓదార్పునివ్వడాన్ని శవ రాజకీయం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ విమర్శించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఎంపీగా ఉన్న బండి సంజయ్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు చేసింది శూన్యమన్నారు. కేంద్రం నుంచి సహాయ నిరాకరణ ఉన్నప్పటికీ చనిపోయిన కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించి తనకు నచ్చినవిధంగా మాట్లాడిపోయిండన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న బండి సంజయ్, పొన్నం ప్రభాకర్ తమ ప్రభుత్వాల సహకారంతో వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి సహకారం అందించాల్సి ఉండగా, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నేతన్నలకు ఏడాది పాటు ఉపాధి కల్పిస్తామన్న భరోసాను సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, చేనేత జౌళిశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రకటించాలన్నారు. ఎమ్మెల్యే కేటీఆర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారన్న ఉద్దేశంతో సిరిసిల్లకు వచ్చిన పొన్నం ప్రభాకర్ శవ రాజకీయానికి తెరలేపారని ఆరోపించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలన్న చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్‌రెడ్డి ద్వారా ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సబ్సిడీ, ప్రభుత్వ వస్త్రాల తయారీ ఆర్డర్లు ప్రకటించాలన్నారు. కేవలం ఎంపీ ఎన్నికల్లో లబ్ధి పొందాలన్న ఉద్దేశంతోనే ప్రెస్‌మీట్‌లు పెట్టి మాట్లాడినంత మాత్రాన ప్రజ లు మిమ్మల్ని విశ్వసించబోరని స్పష్టం చేశా రు. కల్లబొల్లి మాటలు చెబితే నేతన్నల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేసిన తర్వాతనే కాంగ్రెస్ నేతల్లో చలనం వచ్చిందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇటీవల సిరిసిల్లకు వచ్చిన సందర్భంలో నేత కార్మికులకు తోడుగా పోరా టం చేస్తామని భరోసానిచ్చారని గుర్తుచేశారు. వస్త్ర పరిశ్రమకు ఉపాధి కల్పిస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోతే ఎమ్మెల్యే కేటీఆర్ నాయకత్వంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, నాయకులు గుండ్లపల్లి పూర్ణచందర్, గుగులోత్ సురేశ్‌నాయక్, రాజురెడ్డి, దినాకర్, లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి మనుబోతు మృతి

వీర్నపల్లి, ఏప్రిల్10: చెరువులో పడి వన్యప్రాణి మృతిచెందిన ఘటన రంగంపేటలో బుధవారం చోటుచేసుకున్నది. గ్రామ శివారులోని అటవీ ప్రాంతం నుంచి మార్గండి చెరువులో నీళ్లు తాగడానికి వచ్చిన మనుబోతు అందులో పడి మృతిచెందింది. సమాచారం అందుకున్న అటవీ శాఖ సెక్షన్ అధికారి పద్మలత ఘటనాస్థలాన్ని పరిశీలించారు. చనిపోయిన మనుబోతు కళేబరాన్ని నీటిలో నుంచి బయటకు తీశారు. పశుసంవర్ధక సిబ్బందితో పంచనామా నిర్వహించి కళేబరాన్ని కననం చేశారు.

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా వేముల అరుణ W/o. లక్ష్మినారాయణ, నివాసం: BY నగర్, రాజన్న సిరిసిల్ల టౌన్ & జిల్లా గారు సిరిసిల్లలోని తుక్కారావుపల్లి లొకాలిటీలో సర్వేనెం. 764/A, ప్లాటు నెం. 7/A, విస్తీర్ణం: 171.22 చ.గ.లలో గల RCC గృహము నెం. 9-8-12 గల దానిని దార అభినవ్ S/o. ఆశోక్ R/o. BY నగర్, రాజన్న సిరిసిల్ల గారి నుండి ఖరీదు చేయుటకు విక్రయ ఒప్పందం కుదుర్చుకొని లోను నిమిత్తము TATA CAPITAL HOUSING FINANCE LTD కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ దార అభినవ్ గారు ఇట్టి ఇంటిని 1) ఎనగందుల రుచిత W/o. శ్రీనివాస్ R/o. సిరిసిల్ల 2) నాగుల రాజు S/o. లింబయ్య R/o. తిప్పాపురం గార్ల నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 9040/2021 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం. 2509/2007 పోయినదని దార అభినవ్ గారు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజు పై గాని లేదా పై ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరాలు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో TATA CAPITAL HOUSING FINANCE LTD కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: **సాన చంద్రమోహన్**
అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303,
శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్.
సెల్ :9666077777, 9141499999

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా శ్రీమతి కానపేని శిరీష భర్త: సతీష్ నివాసం: 4-84, చెక్కపల్లి గ్రామం వేములవాడ మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా గారు ICICI Karimnagar Branch లో Housing Loan కొరకు దరఖాస్తు చేసినారు. శ్రీమతి కానపేని శిరీష గారు శ్రీ మల్యాల శ్రవణ్‌కుమార్ తండ్రి: వెంకటి నివాసం: ఇంటి నెం. 2-98, మర్రిగడ్డ గ్రామం, చందుర్తి మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా గారి వద్ద నుండి ఇల్లు నెం. 8-3-24/1/1B/A/1 (ఆర్.సి.సి. ఇల్లు) మరియు భాళీ స్థలము యొక్క మొత్తము విస్తీర్ణం: 231.24 చ॥గ॥లు లేదా 194.24 చ॥ మీటర్లు గల దాని యొక్క ప్లాటు నెం.4 & 12 (పార్టు) యొక్క భూమి సర్వేనెం. 1415 గలిది సాయినగర్,లో వేములవాడ పట్టణం & మండలం రాజన్న సిరిసిల్లలో గల ఇల్లును విక్రయ ఒప్పందము చేసుకొని కొంత డబ్బు బయానాగా చెల్లించినారు. సదరు ఇల్లును మల్యాల శ్రవణ్ కుమార్ గారు లోగడ దేబ్బెటి ఆలియాస్ దేబ్బెటి వెంకటేశం గారి వద్ద నుండి విక్రయ దస్తావేజు నెం.9021/2023, తేది:18-12-2023 రోజున ఖరీదు చేసినున్నారు. ఇట్టి ప్రాపర్టికి సంబంధించిన ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు నెంబర్ 9971/2016, తేది:05-07-2016 నెం.2406/2016, తేది:02-05-2016 మరియు నెం.558/2011, తేది:28-01-2011 గల దస్తావేజును జిరాక్స్‌ను తీసుకొనుటకు నా యొక్క క్లయింట్ యొక్క విక్రయ దారుడైన దెబ్బెటి ఆలియాస్ దెబ్బెటి వెంకటేశం గారి ఇంటి నుండి వేములవాడ మున్సిపల్ ఆఫీసు వద్ద గల జిరాక్స్ సెంటర్‌కు వెళ్ళు ప్రయాణములో పడిపోయినాయి అని తెలిపినారు. ఇట్టి విషయము గూర్చి వేములవాడ పోలీస్ స్టేషన్‌లో దేబ్బెటి ఆలియాస్ దెబ్బెటి వెంకటేశం గారు ఫిర్యాదు చేసినారు. చర్యలు తీసుకున్న పోలీసువారు సదరు లింకు డాక్యుమెంట్స్ దొరకలేదని సర్టిఫికెట్ నెం. 152004072314120811189, తేది: 04-07-2023 రోజున దృవీకరించినారు. కావున ఇట్టి ఇల్లు & భాళీ స్థలము పైన గాని సదరు లింకు డాక్యుమెంట్స్ పైన గాని ఎవరికైన ఏలాంటి క్లెయిములు , అభ్యంతరాలు ఉన్న యెడల నేటి నుండి (7) రోజులలో తగు ఆధారాలతో ఈ క్రింది అడ్రస్‌లో సంప్రదించగలరు. గడువు తర్వాత పై బ్యాంకు వారు లోన్ మంజూరు చేయదురు, మళ్లయింట్ మిగతా విక్రయ ధనము చెల్లించి సదరు ఇల్లును తన పేరున రిజిస్ట్రేషన్ చేసుకోగలరు గడువు తదుపరి వచ్చిన క్లెయిములు, అభ్యంతరాలు చెల్లు పేరవు.

ఇట్లు: **నీరుమల్ల శంకర్**, అడ్వకేట్
ఇ.నెం. 3-1-285/6, ఫ్లాట్ నెం. 402
5వ అంతస్తు, సాయి రాజ రెసిడెన్సీ, క్రిష్టియన్ కాలనీ,
కరీంనగర్ సెల్: 9010805888, 9441645656

నమస్తే తెలంగాణ CLASSIFIED

**WANTED**

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

**CHANGE OF NAME**

★I, MANDALA SHIRISHA, R/o. 1-161, Kothapally, Karimnagar, TS, have Changed My Name as MANDALA SHIRISHA REDDY, W/o. Mandala Chakradhar Reddy.
NT-339404

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

## క్షేత్రస్థాయిలో మరమ్మతులు గుర్తించాలి

- జడ్పీసీఈవో ఉమారాణి
- అమ్మ ఆదర్శ పాఠశాలలపై సమీక్ష

బోయినపల్లి, ఏప్రిల్10: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టాల్సిన మరమ్మతులను క్షేత్రస్థాయిలో గుర్తించి పనులు చేపట్టాలని జడ్పీసీఈవో ఉమారాణి అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల ల్లో భాగంగా చేపట్టాల్సిన మరమ్మతు పనులపై మండల పరిషత్ కార్యాలయంలో మండల, వీవోఏలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు, పంచాయతీరాజ్‌శాఖ అధికారులతో సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా కమిటీల ఏర్పాటు, జాతీ య బ్యాంక్‌లలో ఖాతాల ఓపెనింగ్ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ఎంపిక చేసిన స్కూల్‌లో విద్యుత్, తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల మరమ్మతు ఇతర చేపట్టాల్సిన పనులను కమిటీ సభ్యులు, స్కూల్ హెచ్ఎం ఇతర అధికారులు కలిసి పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల, తహసీల్దార్ పుష్పలత, మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్, కస్తూర్బా పాఠశాల ఎస్‌వో పద్మ, ఇరిగేషన్ ఏఈ హరీశ్, పంచాయతీరాజ్ ఏఈ విష్ణువర్ధన్ ఉన్నారు.

### వసతులు కల్పించాలిలి

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 10: అమ్మ ఆదర్శ పథకంలో భాగంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఈ నెల 31లోగా మౌలిక వసతులు కల్పించాలలని ఎంపీడీవో జోగం రాజు సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం అమ్మ ఆదర్శ పథకంపై అవగాహన కల్పించారు. ఇక్కడ నోడల్ అధికారి, ఎంఈవో రఘుపతి, ప్రత్యేకాధికారులు, ఈజీఎసీ, ఐకేపీ సిబ్బంది ఉన్నారు.

బోయినపల్లి: మండల పరిషత్‌లో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో ఉమారాణి

సమావేశంలో మాట్లాడుతున్న వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్

## అత్యున్నత స్థాయికి ఎదగాలి

వేములవాడ రూరల్, ఏప్రిల్ 10: విద్యార్థులు అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆర్డీవో రాజేశ్వర్, డీఎస్పీ నాగేంద్రాచారి పేర్కొన్నారు. బుధవారం అగ్రహారం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాయోనారా కార్యక్రమం నిర్వహించగా, వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత విద్యభ్యసించి అత్యున్నత స్థాయిలో స్థిరపడాలని ప్రోత్సహించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో నైపుణ్యం పరిజ్ఞానం కలిగిన డిగ్రీ విద్యార్థులకు మంచి ఉద్యోగాలు లభిస్తున్నాయని చెప్పారు. అనంతరం నృత్యాలు, పాటల స్కిట్స్, ర్యాంప్ వాక్‌తో విద్యార్థినులు అలరించారు. ఇక్కడ వైస్ ప్రిన్సిపాల్ తిరుకోవెల శ్రీనివాస్, అధ్యాపకులు మధురాజేశ్, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, రాజేశ్, ప్రభాకర్, శ్రీనివాసులు, కరుణ, నారాయణ, మధుబాబు, దీపిక, అర్జున్, రమేశ్‌బాబు, ఫీకీర్‌బాబా, రమేశ్, నిర్మల, గోపి, శాంతి, రాధ ఉన్నారు.

సాయోనారా కార్యక్రమంలో భాగంగా ర్యాంప్‌వాక్‌లో పాల్గొన్న విద్యార్థినులు

## తాగునీటి ఇబ్బందులు రానివ్వద్దు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్ష

వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్ అనురాగ్ జయంతి, అధికారులు

కలెక్టరేట్, ఏప్రిల్ 10: తాగునీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలని, ప్రజలకు ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోళ్లు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత కలెక్టరేట్ నుంచి కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, వేసవిలో తాగునీటి సరఫరాపై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయి లో ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేకమైన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

### సీఎంఆర్ డెలివరీ చేయాలి

వానకాలం సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, ఎఫ్‌సీఐ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసేవిధంగా రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతిరోజూ రైస్‌మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సీఎంఆర్ డెలివరీపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

### పకడ్బందీగా ధాన్యం కొనాలి

ధాన్యాన్ని పకడ్బందీగా కొనుగోలు చేయాలని, మద్దతు ధరపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. కొనుగోళ్లలో ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే త్వరితగతిన సంబంధిత రైతుకు చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు.

### మౌలిక వసతులు కల్పించాలి

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అదనపు టాయ్‌లెట్ల నిర్మాణం, తరగతి గదుల మరమ్మతులు వేగవంతంగా చేయాలన్నారు. అలాగే వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందించాలని, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, భీమ్యానాయక్, జడ్పీసీఈవో ఉమారాణి, డీపీవో వీరబుచ్చయ్య, డీఆర్డీవో శేషాద్రి, డీఈవో రమేశ్‌కుమార్, జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి జితేందర్‌రెడ్డి, జిల్లా పౌర సరఫరాలశాఖ మేనేజర్ జితేంద్రప్రసాద్, డీఎంహెచ్‌వో సుమన్‌మోహన్‌రావు, మిషన్ భగీరథ ఈఈలు విజయ్‌కుమార్, జానకీ, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, కలెక్టరేట్ పర్యవేక్షకుడు రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ రక్షణ కోసమే షీ టీమ్‌లు

- ఎస్పీ అఖిల్‌మహాజన్

తెలంగాణ చౌక్, ఏప్రిల్ 10: మహిళలు, చిన్నపిల్లల రక్షణ కోసమే షీటీమ్ సేవలు అందిస్తున్నదని ఎస్పీ అఖిల్‌మహాజన్ పేర్కొన్నారు. షీ టీం బృందాలు గత మార్చిలో జిల్లాలో నిర్వహించిన కార్యక్రమాలు, షీ టీమ్‌కు వచ్చిన ఫిర్యాదుల వివరాలను బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మహిళలను వేధిస్తున్న పోకిరీలపై ఐదు ఎఫ్ఐఆర్లు, నాలుగు పెట్టి కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. విద్యార్థులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడకుండా ధైర్యంతో ముందుకు వచ్చి ఫిర్యాదులు చేస్తే, బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆపద సమయంలో 87126-56425 నంబర్‌కి గానీ, డయల్ 100కి కాల్ చేయాలని సూచించారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

- 20క్వింటాళ్లు స్వాధీనం

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 10: మండల కేంద్రంలోని ఓల్డ్ రైస్‌మిల్లు వద్ద ఓ గుడిసెలో నిల్వ ఉన్న 20క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పక్కా సమాచారం మేరకు బుధవారం పట్టుకున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఇక్కడ హెడ్ కానిస్టేబుల్ పాషా, కానిస్టేబుళ్లు సతీశ్, మల్లేశం, పంతులు, తదితరులు ఉన్నారు.

## తాగుడుకు బానిసై బలవన్మరణం

ముస్తాబాద్, ఏప్రిల్10: తాగుడుకు బానిసై ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపిన ప్రకారం.. మండల కేంద్రంలోని డబుల్ బెడ్రూం కాలనీకి చెందిన ఎండీ నజీర్(42) అనారోగ్యం ఇటీవల గల్ఫ్ నుంచి తిరిగివచ్చి, తాగుడుకు బానిసయ్యాడు. ఆర్థిక స్థితిగతులు మారకపోవడంతో జీవితంపై విరక్తి చెంది గత నెల 24న ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి సిద్దిపేటలోని ఓ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు.

హోంగార్డు లక్ష్మిని అభినందిస్తున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

## అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

తెలంగాణ చౌక్, ఏప్రిల్ 10: విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే మంచి గుర్తింపు లభిస్తుందని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఉద్యోగవిరమణ పొందిన హోంగార్డు లక్ష్మిని సన్మానించారు. సుదీర్ఘ కాలంగా విధులు నిర్వర్తించడం అభినందనీయమని ప్రశంసించారు. వెల్ఫేర్ ఫండ్ నుంచి ₹10వేలు అందించారు. ఇక్కడ ఆర్ఐ రమేశ్, హెడ్‌కానిస్టేబుల్ రవీందర్ ఉన్నారు.

## 'ఆదర్శ'లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రిన్సిపాల్‌కు సౌండ్ బాక్సులు అందిస్తున్న పూర్వ విద్యార్థులు

వీర్నపల్లి, ఏప్రిల్ 10: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 2017-18 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు బుధవారం ఒకచోట కలిసి సందడి చేశారు. వారు చదువుకున్న తరగతి గదులకు వెళ్లి నాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాలకు రెండు సౌండ్‌బాక్సులు వితరణ చేశారు.

## మౌలిక వసతులు సమకూర్చుకోవాలి

గంభీరావుపేట, ఏప్రిల్ 10: ప్రభుత్వ పాఠశాలల్లో సకల వసతులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా మౌలిక వసతులు సమకూర్చుకోవాలని డీసీవో, మండల ప్రత్యేకాధికారి బుద్ధం నాయుడు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ కమిటీలతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాల హెచ్ఎంతోపాటు మహిళా సంఘ అధ్యక్షురాలు కలిసి ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ విద్యా కమిటీ ద్వారా పాఠశాలల్లో ఏర్పడిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఖర్చు చేస్తూ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఇక్కడ ఎంపీడీవో రాజేందర్, ఎంపీవో రాజశేఖర్, హెచ్ఎంలు, తదితరులు ఉన్నారు.

కోనరావుపేట: మామిడిపల్లిలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రుద్రంగి: మండల కేంద్రంలో రాజవ్వ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఏనుగు మనోహర్‌రెడ్డి

## పరామర్శ

కోనరావుపేట, ఏప్రిల్ 10: మామిడిపల్లిలో కస్తూరి రామవ్వ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. రామవ్వ మృతికి గల కారణాలు ఆడిగి తెలుసుకుని, సదరు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానూభూతి వ్యక్తం చేశారు. ఇక్కడ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు పాషా ఉన్నారు.

రుద్రంగి, ఏప్రిల్ 10: మండల కేంద్రానికి చెందిన కేసీరెడ్డి రాజవ్వ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇక్కడ మంచె రాజేశం, దయ్యాల కమలాకర్, కేసీరెడ్డి నర్సారెడ్డి, మోహన్‌రెడ్డి, రాజిరెడ్డి, సురేశ్, అనిల్‌గౌడ్, కొడగంటి శ్యామ్, తదితరులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కోనరావుపేట, ఏప్రిల్ 10: మామిడిపల్లి, కనగర్తి గ్రామాల్లో సింగిల్ విండో పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సీఈవో కేశవులు ప్రారంభించారు. ఇక్కడ వైస్ చైర్మన్ భూంరెడ్డి, డైరెక్టర్ కిషన్‌రెడ్డి, అనుపాటి బాపురెడ్డి, రైతులు ఉన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 10: మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ సభ్యుడు రాధారపు సత్యం తన తల్లిదండ్రులు లక్ష్మీ-రాజయ్య జ్ఞాపకార్థం బుధవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఇక్కడ సభ్యులు రామచంద్రం, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కిషన్, మల్లారెడ్డి, శంకర్, ముత్యంరెడ్డి, లింగారెడ్డి, సాంబశివరావు, అమరేందర్‌రెడ్డి ఉన్నారు.

## ప్రారంభం సరే.. కొనుగోళ్లు ఎప్పుడో..

ముస్కానిపేటలోని కొనుగోలు కేంద్రంలో తూకానికి సిద్ధంగా ఉన్న ధాన్యం

జిల్లాలో వరి కోతలు జోరందుకున్నాయి. రైతులు ట్రాక్టర్ల ద్వారా కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువస్తున్నారు. అయితే ఈ నెల 3న మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో కొనుగోలు